## సీఎంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్



చాంద్ పాషా

హైదర్‌నగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అశ్లీల చిత్రాలు పెట్టిన వ్యక్తిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేశారు. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్‌కు చెందిన చాంద్ పాషా కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. ఎమ్మెల్యే వివేకానంద అనుచరుడిగా, ఆయనకు మద్దతుదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతవారం సీఎం ఫొటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. వీటిని చూసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసి, చాంద్‌పాషాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## కూకట్‌పల్లిలో వంద పడకల ఆస్పత్రి కావాలి



మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందిస్తున్న శేరి సతీష్‌రెడ్డి

హైదర్‌నగర్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి నిర్మించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి నాయకులతో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని అందుకే చిత్తుచిత్తుగా ఓడించారన్నారు తొందర్లోనే కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు శుభవార్త వింటారని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా రాబోయే లోకల్‌బాడీ ఎన్నికల్లో అన్ని సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కో ఆర్డినేటర్ సంతోష్‌కుమార్, దేవసహాయం, రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, కేపీపీ ఎస్సీసెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజుముదిరాజ్, రామ కృష్ణారెడ్డి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## పగలే.. విద్యుత్ వెలుగులు



మార్చి నెల ఆరంభంలోనే ఎండ దంచికొడుతోంది. ఈ సమయంలోనే విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. అంతటి ప్రాధాన్యత ఉన్న కరెంట్.. వృథా అవుతుంది. అందుకు నిదర్శనమే తులసినగర్. ఈ కాలనీలో వీధి దీపాల లైన్ సరఫరా ఆపలేదు. దీనికి శాఖ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది. మరోసారి ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

**- అల్లాపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి):**

## యాదవ్ బాగున్నావా..

- కార్పొరేటర్‌కు సినీహీరో చిరంజీవి ఆత్మీయ పలకరింపు



కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను పలకరిస్తున్న చిరంజీవి

ఓల్డుబోయినపల్లి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సినీ అగ్ర నటుడు చిరంజీవి.. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను ఆత్మీయంగా పలకరించారు. గురువారం రాత్రి మాదాపూర్ హైటెక్స్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. ఇదే వేడుకకు నర్సింహ విచ్చేశారు. ఇద్దరూ తారసపడిన సందర్భంగా కార్పొరేటర్‌ను భుజంతట్టి యాదవ్ బాగున్నావా? అని చిరు అడిగారు. దీంతో కార్పొరేటర్‌తో పాటు ఆయన వెంట ఉన్న అభిమానులంతా కేరింతలతో ఆ ప్రాంతం అంతా సందడిగా మారింది. అందరూ కలిసి అగ్ర హీరోతో ఫొటో దిగారు. అప్పట్లో ప్రజారాజ్యం తరపున జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముద్దం గెలుపొందడం తెలిసిందే.

## ఇద్దరూ.. సమానమే



ప్రసంగిస్తున్న నర్సింహరాజు

బాలానగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని బాలానగర్ సీఐ నర్సింహరాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ ఆధ్వర్యంలో బాలానగర్ శ్రీనగర్ భాస్కర్‌రావు భవన్‌లో ఏర్పాటు చేసిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే మార్పు కీలకమని, ఇది మన ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. లింగ వివక్షకు తావివ్వకుండా తల్లిదండ్రులు పిల్లలను సమానంగా పెంచాలని, సమాజం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయక కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రామిక మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు అనిత, సబియా, భాషమ్మ, శిరీష, సుగుణ, ధర్మరావు, కవిత, మంజుల సౌభాగ్యమ్మ, పుష్పమ్మ, పాల్గొన్నారు.

## నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి




ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

బాలానగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో సహోద్యోగినిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా గురువారం స్థానిక ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రీశ్రీనగర్ నుంచి ప్రశాంత్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే అక్కడి పోలీసులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సదరు అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జర.. చూసి తినండి

## జోరుగా పుచ్చకాయల వ్యాపారం • రంగు కోసం రసాయనాలు

## ఆవురావురుమని తింటే అనారోగ్యం తప్పదు అంటున్న నిపుణులు

### వ్యాపారం అంతంత మాత్రమే



ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతుండడంతో వ్యాపారం అంతగా సాగడం లేదు. ట్రేడర్ల వద్దనుంచి పండ్లు తెచ్చి విక్రయిస్తుంటే రోజుకు ఊహించినంతగా కొనుగోల్లు సాగడం లేదు. కిలో రూ.20 నుంచి 30రూపాయలకు విక్రయిస్తున్నప్పటికీ కొనుగోలు దారులు ఇంకా బేరం ఆడుతున్నారు.

*- గణేష్, పండ్ల వ్యాపారి, కూకట్‌పల్లి*

కేపిహెచ్‌బీ కాలనీ, బాలానగర్ జీడిమెట్ల రోడ్డులో పుచ్చ కాయలను రాసులుగా పోసి విక్రయిస్తున్న వ్యాపారులు



పండ్లు వాడిపోకుండా పండ్లపై బాటిల్‌తో నీళ్లు చల్లుతున్న పండ్ల వ్యాపారి

### 100 గ్రాముల పుచ్చకాయ గుజ్జులో..

- నీరు. 95.2గ్రా, ప్రొటీన్ 0.3 గ్రా, కొవ్వు పదార్థాలు 0.2గ్రా, పీచు పదార్థాలు 0.4గ్రా
- కెరోటిన్ 169 మైక్రోగ్రాములు, సి.విటమిన్ 26 మి.గ్రా, కాల్షియం 32 మి.గ్రా,
- ఫాస్పరస్ 14 మి.గ్రా, ఇనుము 1.4 మి.గ్రా, సోడియం 104.6 మి.గ్రా
- పొటాషియం 341 మి.గ్రా, శక్తి 17 కెలరీలు ఉన్నాయి.

### త్వరగా పండడానికి కెమికల్స్

పుచ్చకాయలు తొందరగా పండడానికి కొందరు వ్యాపారులు అక్రమ మార్గాలను అవలంభిస్తున్నారని వినియోగదారులు భయపడుతున్నారు. కొన్నప్పుడు ఎర్రగా ఉందని, ఇంటికొచ్చి కోసి చూసాక పగుళ్లు ఉంటూ ఒక రకమైన వాసన వస్తోందని వారు చెబుతున్నారు. కాయ త్వరగా పండడానికి కార్బైడ్ అనే కెమికల్‌ను చల్లుతూ పండులోపల సాధారణం కంటే ఎక్కువ ఎరుపు రంగు కనిపించడానికి ఇంజక్షన్లు వేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయంటున్నారు. ఈ పండ్లలో ఏ రసాయనాలు వాడుతున్నారనే విషయంపై మరింత లోతుగా వివరాలు సేకరించేందుకు పండ్లను ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపిస్తున్నామని కూకట్‌పల్లి ఫుడ్‌సేఫ్టీ అధికారి బి.పవన్ కుమార్ తెలిపారు. పుచ్చకాయ పసుపు మచ్చలతో కొద్దిగా తెల్లగా ఉంటే దానికి ఇంజక్షన్ చేసినట్లుగా భావించాలని, వాటర్ మిలన్‌పై ఏవైనా రంధ్రాలు ఉంటే ఇంజక్షన్ ఇచ్చినట్లుగా గుర్తించాలని ఆయన హెచ్చరిస్తున్నారు. ఈ పండ్లను గుర్తించకపోతే అనారోగ్యం బారిన పడడం ఖాయమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బాలానగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): నగరంలో పుచ్చకాయల వ్యాపారం జోరుగా సాగుతోంది. శివరాత్రికి ముందే మార్కెట్‌కు చేరిన పుచ్చకాయలు నగర వాసుల నోరూరిస్తున్నాయి. ఎండలు ముదురుతుండడంతో కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కడుతున్నారు. 5వేల సంవత్సరాల క్రితం ఈజిప్టులో పుచ్చకాయను పండించినట్లు ఆధారాలు ఉన్నప్పటికి ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 96 దేశాల్లో వీటిని సాగుచేస్తున్నట్లు సమాచారం.

### ఔషధ గుణాలివే

వీటిలో 92 శాతం నీరు ఉంటుంది కాబట్టి దీనిని ఆరగించిన వెంటనే దాహార్తి తీరుతుంది. దీనిలో విటమిన్ ఏ, బి6, సీ విటమిన్లతో పాటు పీచు పదార్థం, పొటాషియం, అధిక మొత్తంలో ఉంటాయి. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి అవసరం. విటమిన్ బి6 మెదడులో సెరటోనిన్, మెలటోనిన్, డోపమిన్ వంటి న్యూరో ట్రాన్స్‌మిటర్స్ విడుదల వడానికి తోడ్పడుతుంది. అందుకే ఈ కాయను తిన్నప్పుడు చీకాకు తగ్గుతుంది. దీనిలోని ఎరుపు రంగుకు కారణమైన లైకోపీన్ అనే పదార్థం క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తుంది. పుచ్చకాయలో అధిక మొత్తంలో ఉన్న పొటాషియం మూత్రంలో యూరిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఇది విరేచనాలు, వాంతులు, వికారం వంటి సమస్యలను నివారిస్తుంది.

### ఎంతోమందికి జీవనోపాధి

పుచ్చకాయ మన దేశంలో ఎంతోమందికి జీవనోపాధిని కల్పిస్తోంది. శివరాత్రికి ముందు నుంచి దిగుబడి పెరగడంతో చిరు వ్యాపారులు వేసవికాలం ముగిసే వరకు ఈ వ్యాపారాన్నే జీవనోపాధిగా ఎంచుకుంటున్నారు. దీంతో జీడిమెట్ల, సూరారం కాలనీ, బాలానగర్, కేపీహెచ్‌బీకాలనీ, చింత్, భరత్‌నగర్ కాలనీ, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల్లో చిరు వ్యాపారులు పండ్లను రాసులుగా పోసి కిలో రూ.30 నుంచి రూ.40 వరకు విక్రయిస్తుంటే, మరికొందరు వ్యాపారులు పుచ్చకాయ ముక్కలను ఐస్‌పై చేర్చి వాటికి ఉప్పు, మసాల పొడులను చేర్చి కేవలం రూ.20 నుంచి రూ.25 అందిస్తున్నారు.

# అన్నిరంగాల్లో సత్తా..

## 'ఉమెన్స్ డే' సందర్భంగా పలువురు మహిళల అభిప్రాయాలు

మహిళలకు సామాజిక ఆర్థిక రాజకీయ సాధికారత చాలా అవసరం. మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారు. అయినప్పటికి వారిలో ఇంకా చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. సమాజంలో వారికంటూ ప్రత్యేక గుర్తింపు రావాలంటే వారికి కావాల్సిన ధైర్యం అందించాలి.

**కూకట్‌పల్లి, అల్లాపూర్, మార్చి,7 (ఆంధ్రజ్యోతి)**

### 25 ఏళ్లుగా మహిళలు పిల్లలు.. సాధికారత కోసం కృషి



సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న డాక్టర్ విజయభవాణి ఎంఏ గోల్డ్‌మెడల్ సాధించారు. అనంతరం మేఘన కార్డ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నడుపుతూ వేలాది మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. వేశ్య వృత్తిలో కొనసాగుతున్న వేలాది మందితో మాట్లాడి, సుమారు 19 వేలమందికి జీవనోపాధి కల్పించారు. మహిళల అక్రమ రవాణా చేస్తున్న 472 మందిని రక్షించారు. వారి కాళ్లపై వారు నిలబడేలా కృషిచేశారు. ఇప్పటివరకు వేలాదిమంది కాలేజీ విద్యార్థినులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ కల్పించారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా జెండర్, పీవోఎస్‌హెచ్ ఆక్ట్ పైన ప్రభుత్వం.. పోలీసు సంస్థలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

*- డా.విజయభవాణి, ఎంఏ, పీహెచ్‌డీ, మహిళలు మానసిక ఆరోగ్యం*

### స్త్రీలు పూజింప బడేది ఒక్క భారతదేశంలోనే



ఎక్కడ స్త్రీలు పూజింప బడుతారో అక్కడ సిరులు దొర్లుతాయని పురాణాలు చెబుతున్నాయి. అందుకే మనదేశంలో నదులన్ని అనగా గంగా, యమున, కృష్ణ, గోదావరి అన్ని స్త్రీ మూర్తుల పేర్లతోనే ఉన్నాయి. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్యం, క్రీడలు, సినీరంగంలోనే కాదు రాజకీయాల్లో సైతం రాణిస్తున్నారు. అందుకే ప్రతీ మహిళ ఉన్నత చదువులు చదువుకుని నచ్చిన, ఇష్టమైన రంగంలో తమ ప్రతిభను ప్రదర్శించి గుర్తింపు తెచ్చుకోవాలి.

*- ఇమ్మడి రాధామోహన్, క్లాసికల్ డ్యాన్స్ టీచర్, ఓల్డుబోయినపల్లి*

### 'సునీతా విలియమ్స్'ను స్ఫూర్తిగా తీసుకోవాలి



నేటితరం మహిళలు ఆత్మ విశ్వాసంతో మెలగాలి. ఇల్లు, కుటుంబం, సమాజం అభ్యున్నతికి ధైర్యంతో ముందడుగు వేయాలి. విద్యావంతులు ఇతరులను అవగాహన పరచాలి. అంతరిక్షంలో చిక్కుకుని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా కూడా మహిళా వ్యోమగామి 'సునీతా విలియమ్స్' ఎంత నిబ్బరంగా ఉందో, మహిళలంతా ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి.

*- శైలజ, సూపరింటెండెంట్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్*

### మనోబలంతో ముందుకు సాగాలి



ప్రతి మహిళ తన ఇల్లు, తన ఉద్యోగం లేదా వృత్తికి న్యాయం చేయటానికి ఈ యుగంలోనూ ప్రతీ క్షణం పోరాటమే చేస్తుంది. ఆత్మస్థైర్యంతో ఓటమి లేని మనోబలంతో ముందుకు సాగాలి.

*- ప్రవీణ, డైరెక్టర్, విజన్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, బోడుప్పల్*

### మహిళలు అనుకున్న లక్ష్యాలు సాధించాలి



మహిళలు తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలి. అది ఏ రంగమైనా ముందుకు సాగాలి. ముఖ్యంగా యువతులు తమ కాళ్లమీద తాము నిలబడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. సమాజంలో మన కంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చేలా మన వంతు కృషిచేయాలి.

*- సద్గుణరెడ్డి, బీజేపీ రాష్ట్ర లీగల్‌సెల్ సభ్యురాలు*

# బ్రెయిన్‌డెడ్ యువకుడి అవయవదానం

- జీవన్‌దాన్ సంస్థకు అప్పగించిన తల్లిదండ్రులు
- తాను చనిపోతూ పలువురి జీవితాల్లో వెలుగులు
- రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి
- ఒక్కగానొక్క కొడుకు లేడని.. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు

**రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన కొడుకు అవయవాలను తల్లిదండ్రులు దానం చేశారు. తమ కుమారుడు ఇక లేడని ... పుట్టెడు బాధలో ఉన్నా... పలువురి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు పడిన తాపత్రయం అభినందనీయం. అయితే లేకలేక కలిగిన ఒక్క కుమారుడూ కానరాని లోకాలకు వెళ్లాడని గుండెలు బాదుకుంటూ రోధిస్తున్న తీరు పలువురినీ కంటతడి పెట్టించింది. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..**

పేట్‌బషీరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఏపీకి చెందిన ఉప్పు సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలిసి వలస వచ్చి నగర శివారు జీడిమెట్లలోని గంగా ఎన్‌క్లేవ్ రాయల్ నెస్ట్ అపార్టుమెంట్ నివాసం ఉంటున్నారు. ఆయన సీఏ(చార్టడ్ అకౌంటెంట్) గా స్థిరపడ్డాడు. ఈ దంపతులకు వివాహమైన 20 ఏళ్లకు కుమారుడు సాయి సుబ్రహ్మణ్యం (20) జన్మించాడు. అతను వికారాబాద్‌లోని కేఎల్‌వర్సీటీలో సీఎస్సీ 4వ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 4న సాయంత్రం అపార్టుమెంట్ నుంచి కొంపల్లి వైపు జిమ్ చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం, అతను ప్రయాణిస్తున్న బైక్ ఢీకొట్టుకున్నాయి. దీంతో సుబ్రహ్మణ్యం కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు కిమ్స్ ఆస్పత్రికి తరలించగా ఈ నెల 6న సాయంత్రం చికిత్స పొందుతున్న క్రమంలో బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ముందుకొచ్చి అవయవాలను జీవన్‌దాన్ సంస్థకు అప్పగించారు. ఒక్కగాను ఒక్క కొడుకు దూరం కాగా కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగి పోయారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సాయి సుబ్రహ్మణ్యం (ఫైల్)

# ఇంటి పన్నులు తగ్గించాలి

- మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆందోళన



కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

పేట్‌బషీరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు అధికంగా వస్తున్నాయని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట ప్లకార్డులను చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ సాగర్‌ల ఆధ్వర్యంలో వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేసి నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలు ప్రజలు కట్టే పన్నులతోనే నడుస్తాయన్నారు. అలాంటప్పుడు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అశాస్త్రీయ పద్ధతిలో పన్ను భారం మోపడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తీరు సరిగా లేదని విమర్శించారు. టాక్స్ తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, కౌన్సిల్ సభ్యులు జనార్దన్‌రెడ్డి, అశోక్, శంకర్‌నాయక్, లక్ష్మి, మాధవి, దుర్గ, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మురళీ కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి పావని, లాయర్లు

హైదర్‌నగర్,మార్చి7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా 6 అదనపు న్యాయమూర్తి పావని, సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణితో పాటు సీనియర్, జూనియర్ కోర్టుల న్యాయమూర్తులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి తాండ్ర రమేష్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నటరాజు, కార్యదర్శి యాదయ్య, బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల సంబురాలు



ప్లకార్డులతో బీజేపీ నాయకులు

ఫతేనగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై ఫతేనగర్ బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నాయి. బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులంతా కలిసి పైప్‌లైన్ రోడ్డు నుంచి ఫతేనగర్ బ్రిడ్జి వరకు పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులు బీజేపీకి జైకొట్టారన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక సీటును కూడా గెలుచుకోక పోవడం ఆ పార్టీకి చెంప పెట్టన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్, మోర అశోక్, సురేష్, యాదగిరి, బేతిరమేష్, హరిప్రసాద్, నాగేష్, భానేష్, నరేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా దూసుకు పోతున్నారు

- కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్



మహిళలకు జ్ఞాపికలు అందజేస్తున్న రమేష్‌తో కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయినుంచి ఆకాశమే హద్దుగా ఎదుగుతూ దూసుకుపోతున్నారని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిఅలేఖ్య సాంస్కృతిక సంఘసేవా సంస్థ ఆధ్వర్యంలో వైజంక్షన్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కొండకింది పుష్పారెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, నాగిరెడ్డి, తూము వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

నిజాంపేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్య పడుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్‌లోని సప్తపది గార్డెన్స్‌లో ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ 10వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆకుటుంబం మాత్రమే అభివృద్ధి చెందుతుందన్నారు. అదే ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించినప్పుడే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చెలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ, సుజాత, విజయలక్ష్మి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జీడిమెట్ల : పదేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి కుత్బుల్లాపూర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలో రూ. 17లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నేడు మహిళలకు సత్కారం

గచ్చిబౌలి, మార్చి7(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నట్లు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆ పార్టీ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్ తెలిపారు. శనివారం ఈ కార్యక్రమం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా డాక్టర్లకు ప్రజలకు సేవలు అందిస్తున్న వారిని ఘనంగా సత్కరిస్తున్నట్లు రవికుమార్‌యాదవ్ వివరించారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా మహిళా మోర్చ నాయకులందరు పాల్గొంటున్నారని వారు అన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, కొండ విజయ్‌కుమార్

## గంగారం పాఠశాలలో మహిళా దినోత్సవం

చందానగర్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గంగారం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుభాష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంఈఓ వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై హోప్ ఫౌండేషన్ కొండవిజయ్‌కుమార్, ఎడ్ల దేవానంద్‌తో కలిసి మహిళ ఉపాధ్యాయులను, మున్సిపల్ మహిళ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు, మియాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ఉపాధ్యాయులు ఉన్నారు.



హర్షా టొయోటా యూజ్‌డ్ కార్స్ ఎక్స్ఛేంజ్ మేళాలో సంస్థ నిర్వాహకులు

## హర్షా టొయోటా యూజ్‌డ్ కార్స్ ఎక్స్ఛేంజ్ మేళా

హైదరాబాద్ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పాత కార్లకు సరైన ధరను ఇచ్చేందుకు హర్షా టొయోటా ఆధ్వర్యంలో మెగా యూజ్‌డ్ కార్స్ ఎక్స్ఛేంజ్ మేళాను శుక్రవారం సంస్థ నిర్వాహకులు ప్రారంభించారు. నిజాంపేట రోడ్డులో డీమార్ట్ సమీపంలోని హర్షా టొయోటా షోరూంలో నిర్వహించారు. పాత కార్లు అమ్మేవారు, కొత్త కార్లు కొనాలనుకునేవారు, కార్లు ఎక్స్ఛేంజ్ చేసుకోదలచుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో పాత కార్‌ను తీసుకువచ్చి ఎక్స్ఛేంజ్‌లో తగిన ధర నిర్ణయిస్తామని హర్ష టొయోటా సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఎక్స్ఛేంజ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. నిజాంపేట, కొండాపూర్, ఎల్‌బీనగర్, గోపన్‌పల్లి, పటాన్‌చెరు, మాదాపూర్ శాఖల్లో ఈ అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు.

## ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియకు స్పందన : ముకుందరెడ్డి

గచ్చిబౌలి, మార్చి7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ జోరుగా సాగుతుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఉప కమిషనర్ ముకుందరెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం 10వేల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,446 దరఖాస్తులు ఎల్‌ఆర్‌ఎస్‌కు అనుమతి ఇవ్వడం జరిగిందని, వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అర్హులైన దరఖాస్తు దారులు నేరుగా తమకార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అయితే మార్చి నెలాఖరు వరకు ఫీజులు చెల్లించే వారికి 25శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఐదు మంది సిబ్బంది, అధికారులు ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు దారులను కోరారు. ఫోన్ ద్వారా సమాచారం అందని వారు నేరుగా సర్కిల్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. మార్చి 31దాటిన తర్వాత 100 శాతం ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.



రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు

## రోడ్డును విస్తరించి.. విద్యుత్ స్తంభాలను మరిచారు

గచ్చిబౌలి, మార్చి7 (ఆంధ్రజ్యోతి): లక్షలు వెచ్చించి రోడ్డును విస్తరించిన అధికారులు రోడ్డుకు అడ్డుగా వచ్చిన విద్యుత్ స్తంభాలను తొలగించక పోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జోనల్ కార్యాలయం ముందున్న పాతముంబాయర్ రహదారి నుంచి మసీద్‌బండ ప్రాంతానికి వెళ్లేరోడ్డును ఇటీవల జీహెచ్‌ఎంసీ అధికారులు విస్తరించారు. అయితే రోడ్డు మధ్యలోకి వచ్చిన హైటెన్షన్ భారీ లైన్లు తొలగించక పోవడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు మధ్యలోకి వచ్చిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని వాహన దారులు కోరుతున్నారు.



వరదనీటి కాల్వ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

## వరదనీటి కాల్వ పనుల పరిశీలన

గచ్చిబౌలి, మార్చి7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్‌లో ఎస్ఎన్‌డీపీ నిధులతో చేపడుతున్న వరదనీటి కాల్వల నిర్మాణ పనులు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శుక్రవారం పరిశీలించారు. నల్లగండ్ల పెద్దచెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. కాగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా చేపడుతున్న ఓపెన్‌డ్రైన్, ఆర్‌సీసీ బెడ్, సైడ్‌వాల్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నాలాల విస్తీర్ణ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ పనులు పూర్తయితే ముంపు సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్,మార్చి7(ఆంధ్రజ్యోతి): మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు కారణంగా శనివారం మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్వర్ణపురికాలనీ రోడ్డు 1నుంచి 14, మక్తామహబూబ్‌పేట్, క్రిష్టినియ సాయి ఎన్‌క్లేవ్, పీఏనగర్, అరబిందో కాలనీ, జేపీఎన్‌నగర్, నాగార్జున ఎన్‌క్లేవ్, దత్తసాయినగర్, లోటస్‌కాలనీ, విడియాకాలనీ, ఎఫ్‌సీఐకాలనీ, ప్రగతిఎన్‌క్లేవ్, బాలాజీనగర్, మియాపూర్ మెయిన్‌రోడ్డులో విద్యుత్ ఉండదన్నారు.

# అబలకాదు.. సబల

### సమాజంలో సగభాగమైన మహిళల అణచివేతలను అరికట్టాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురి అభిప్రాయాలు

నేడు మహిళ అబలకాదు.. సబల. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. పురుషులకు సమానంగా రాణిస్తున్నప్పటికి మహిళలు అణచివేతకు గురవుతున్నారు. మహిళ అంటే అద్భుత శక్తి అని, ఆది దేవత అని, నాటి నుంచి నేటి వరకు కుటుంబంలో, సమాజంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంది. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వారు చెప్పిన విషయాలు వారి మాటల్లోనే..

- చందానగర్, మార్చి7 (ఆంధ్రజ్యోతి)



**మహిళా సాధికారితతోనే మహిళ అభివృద్ధి**

సాధ్యం మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారిత సాధ్యం అవుతుంది. మహిళ అక్షరాస్యతతోనే ఇది సాధ్యం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఆడపిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. వారిని చేరదీసి ఉన్నత చదువులు చదివే వరకు ప్రోత్సహించాలి. - వసుంధర, మియాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



**నానే నాకు ఆదర్శం**

మానాన్న నాకు ఆదర్శం, మా నాన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు కుడి కెనాల్‌కు ఈఈ విధులు నిర్వహించేవాడు. నాన్నకు నేను గ్రీన్ పెన్ ఓల్డర్ కావాలని కోరిక. అగ్రికల్చర్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసుకొని నూజివీడ్ సీడ్స్ కంపెనీలో ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్‌గా చేరాను. అప్పుడే నాకు రూ.45వేలు, నాన కోరిక మేరకు గ్రీన్ పెన్ హోల్డర్ కావాలని అగ్రికల్చర్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగంలో చేరాను. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో ప్రాజెక్ట్ అధికారినిగా ఉద్యోగం చేస్తున్నాను. - ఉషారాణి, చందానగర్ సర్కిల్ ప్రాజెక్ట్ అధికారిణి



**నేను చిన్నప్పుడు**

మా ఊర్లోనే బాల్యవిద్యను అభ్యసించాను. మా నాన్న అప్పుడే ప్రభుత్వ ఉపాధ్యాయుడు. మానాన్న ఎప్పుడు అంటుండేవాడు. నాలాగా మీరు కూడా టీచర్‌గా కావాలని అదే నా కళ అని పదేపదే అనేవాడు. నాన్న టీచరే నేను కూడా టీచర్ అయితే ఏమి బాగుంటుందని ఆచార్యులుగా కావడానికి ఉన్నత చదువులకు పట్టణానికి వెళ్ళేందుకు ఒప్పించాను. మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ నాన్న సహాయ సహకారంతో పూర్తి చేశాను. - ప్రొ. విజయలక్ష్మీ, కేంద్రియ విశ్వవిద్యాలయం హైదరాబాద్

**దివ్యాంగులకు సేవ**

చేయాలనే ఉద్దేశంతోనే నేను ఇంటర్ చదివే సమయంలో కళాశాలకు వెళ్ళే సమయంలో మూగ చెవిటి పిల్లలు నాకు తారసపడేవారు. వారిని చూసి వారికి ఏదైనా చేయాలని అనిపించింది. అదే దృష్టిలో స్పెషల్ బీఎడ్ చేశాను. స్వచ్ఛంద సంస్థను స్థాపించాను. ప్రారంభంలో 5మంది పిల్లలతో పునరావాసం ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చాను. నాకు 2004లో ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం. - మేర్సీ, న్యూగుడ్ షఫర్ట్ స్కూల్ కరస్పాండెంట్, చందానగర్



విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థిని..

## పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

చందానగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): చందానగర్‌లో ఓ విద్యార్థి విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మారుతీనగర్‌లో ఉండే గౌరీ, చందానగర్‌లోని రెయిన్‌బో స్కూల్‌లో 6వ తరగతి చదువుతుంది. రోజు పాఠశాల స్కూల్ బస్సులో వచ్చిపోయేది. నాలుగు రోజుల క్రితం పాఠశాల బస్సు ఫెయిల్ అవ్వడంతో విద్యార్థులను ఇంటికి వెళ్లమని వదిలిపెట్టారు. తన స్నేహితురాలితో కలిసి గౌరీ స్నేహితుల ఇంటికి వెళ్లింది. స్నేహితుల ఇంటి వద్ద షటిల్ ఆడుతుండగా బాల్ కరెంట్ తీగపై పడింది. ఇనుప రాడుతో బాల్ తీయడానికి గౌరీ ప్రయత్నించగా, విద్యుత్ తీగకు ఇనుప రాడ్ తగలడంతో బాలిక షాక్‌కు గురైంది. పాఠశాల యాజమాన్యం స్కూలు బస్సులో పంపినట్లయితే పాప విద్యుత్ షాక్‌కు గురయ్యేదికాదని, బస్సులు ఫెయిల్ అయితే తమకు కనీసం ఫోన్ కూడా చేయలేదని శుక్రవారం పాఠశాల ఎదుట తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ పాఠశాల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాపకు మెరుగైన చికిత్స అందించేందుకు తాను కృషి చేస్తానని, పాఠశాల యజమాన్యంతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని సర్ది చెప్పడంతో వారు ఆందోళన విరమించారు. ఈ విషయంపై అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తల్లిదండ్రులు తెలిపారు.



ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ

## తుఫాన్ వాహనాల డ్రైవర్ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లకు మద్దతు ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గచ్చిబౌలి, మార్చి7 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి చౌరస్తా నుంచి మహబూబ్‌నగర్, జడ్చర్ల ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే తుఫాన్ వాహనాలకు పార్కింగ్ సదుపాయం లేక డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గచ్చిబౌలి నుంచి ఆయా ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులను తీసుకువెళ్తుంటారు. ప్రయాణికులు ఈ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేక ఇక్కడి నుంచి ప్రైవేటు వాహనాలైన తుఫాన్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. సుమారు 10-15 వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీరికి పార్కింగ్ లేక గచ్చిబౌలి ఓఆర్‌ఆర్‌పై నిలుపుకుంటున్నారు. ట్రాఫిక్ నిబంధనలకు విఘాతం కలుగుతున్నాయని పోలీసుల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని డ్రైవర్లు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందుయాదవ్ మాట్లాడుతూ, డ్రైవర్లు బ్యాంకుల్లో లోన్ తీసుకుని ఈఎంఐలు కడుతూ బతుకీడుస్తున్నారని, వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్నారని దీంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం గచ్చిబౌలి డ్రైవర్ల సంక్షేమసంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కృష్ణనాయక్, అధ్యక్షుడిగా ప్రసాద్, కోశాధికారిగా సాయిరాం, మరో 17మంది సభ్యులుగా ఎంపికయ్యారు.

## హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్ 2025 విజయవంతం

రాయదుర్గం,మార్చి7(ఆంధ్రజ్యోతి): యువతకు సమగ్ర ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హైదరాబాద్‌కు చెందిన ఎన్జీఓ నిర్మాన్ ఆర్గనైజేషన్‌తో కలిసి రాడిసన్ హోటల్‌లో హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్ 2025 విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో 80కిపైగా కంపెనీల నుండి 90మంది హెచ్‌ఆర్ నిపుణులు, వివిధ సంస్థల నుండి పరిశ్రమ నాయకులు సుమారు 150మంది పాల్గొన్నారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, గ్లోబల్ సీఈఓ మయూర్ పట్నాల ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అర్థవంతమైన ఉపాధి అవకాశాలను అందించడంలో మద్దతు ఇచ్చినందుకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, కార్పొరేట్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్‌అండ్ నాలెడ్జ్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇంపాక్ట్ నియామక ప్రాముఖ్యతపై నొక్కి చెప్పారు. అణగారిన వర్గాల నుండి వ్యక్తులను చురుగా చేరుకోవడం, నైపుణ్యం కల్పించడం, మూల్యాంకనం చేయడం, ఉపాధి అవకాశాలను అందించడంపై దృష్టి సారించే టాస్క్ చొరవను హైలెట్ చేశారు. కార్యక్రమంలో పలు కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

## 21నుంచి ఏప్రిల్ 4 వరకు టెన్త్ పరీక్షలు

గచ్చిబౌలి, మార్చి7(ఆంధ్రజ్యోతి): పదోతరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు బోర్డు అధికారులు విద్యార్థుల హాల్‌టిక్కెట్లు అందుబాటులో ఉంచినట్లు మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షలు 21 నుంచి ఉదయం 9.30నుంచి 12.30గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజుముందుగానే వెళ్లి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## మాదాపూర్‌లో కిడ్నీ ఉచిత వైద్య పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్‌లో మూడు రోజులపాటు కిడ్నీ ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాదాపూర్‌లోని సాఫ్ట్‌వేర్ యూనిట్స్‌లో శుక్రవారం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని నెఫ్రో ప్లస్ వ్యవస్థాకుడు, సీఈవో విక్రమ వివరించారు. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, విశాఖపట్నం, రాజమండ్రి, బెంగళూరు, మంగళూరు, జైపూర్ అనేక రాష్ట్రాలో ఈ శిబిరం మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



నాయశ్రీ ఫౌండేషన్ చిన్నారులతో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

## ఫౌండేషన్‌కు ఫ్యాన్ల విరాళం

హైదర్‌నగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆమె నివాసంలో నిర్వహించారు. నాయశ్రీ ఫౌండేషన్ వారికి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలు పిల్లలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాథ పిల్లలను చేరదీసి, చదువు చెప్పిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను ఆమె అభినందించారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

## పీజేఆర్‌నగర్ కాలనీలో ఉచిత వైద్యశిబిరం

హైదర్‌నగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో పీజేఆర్‌నగర్ యువశక్తి మహిళా మండలి హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

# జర.. చూసి తినండి

### జోరుగా పుచ్చకాయల వ్యాపారం • రంగు కోసం రసాయనాలు

### ఆవురావురుమని తింటే అనారోగ్యం తప్పదు అంటున్న నిపుణులు

### వ్యాపారం అంతంత మాత్రమే



ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతుండడంతో వ్యాపారం అంతగా సాగడం లేదు. ట్రేడర్ల వద్దనుంచి పండ్లు తెచ్చి విక్రయిస్తుంటే రోజుకు ఊహించినంతగా కొనుగోల్లు సాగడం లేదు. కిలో రూ.20 నుంచి 30రూపాయలకు విక్రయిస్తున్నప్పటికీ కొనుగోలు దారులు బేరం ఆడుతున్నారు.

- గణేష్, పండ్ల వ్యాపారి, కూకట్‌పల్లి

### 100 గ్రాముల పుచ్చకాయ గుజ్జులో..

- నీరు. 95.2గ్రా, ప్రొటీన్ 0.3 గ్రా, కొవ్వు పదార్థాలు 0.2గ్రా, పీచు పదార్థాలు 0.4గ్రా
- కెరోటిన్ 169 మైక్రోగ్రాములు, సి.విటమిన్ 26 మి.గ్రా, కాల్షియం 32 మి.గ్రా,
- పాస్పరస్ 14 మి.గ్రా, ఇనుము 1.4 మి.గ్రా, సోడియం 104.6 మి.గ్రా
- పొటాషియం 341 మి.గ్రా, శక్తి 17 కెలరీలు ఉన్నాయి.



కేపిహెచ్‌బీ కాలనీ, బాలానగర్ జీడిమెట్ల రోడ్డులో పుచ్చ కాయలను రాసులుగా పోసి విక్రయిస్తున్న వ్యాపారులు

పండ్లు వాడిపోకుండా పండ్లపై బాటిల్‌తో నీళ్లు చల్లుతున్న పండ్ల వ్యాపారి

బాలానగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): నగరంలో పుచ్చకాయల వ్యాపారం జోరుగా సాగుతోంది. శివరాత్రికి ముందే మార్కెట్‌కు చేరిన పుచ్చకాయలు నగర వాసుల నోరూరిస్తున్నాయి. ఎండలు ముదురుతుండడంతో కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కడుతున్నారు. 5వేల సంవత్సరాల క్రితం ఈజిప్టులో పుచ్చకాయను పండించినట్లు ఆధారాలు ఉన్నప్పటికి ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 96 దేశాల్లో వీటిని సాగుచేస్తున్నట్లు సమాచారం.

### ఔషధ గుణాలివే

వీటిలో 92 శాతం నీరు ఉంటుంది కాబట్టి దీనిని ఆరగించిన వెంటనే దాహార్తి తీరుతుంది. దీనిలో విటమిన్ ఏ, బి6, సీ విటమిన్లతో పాటు పీచు పదార్థం, పొటాషియం, అధిక మొత్తంలో ఉంటాయి. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి అవసరం. విటమిన్ బి6 మెదడులో సెరటోనిన్, మెలటోనిన్, డోపమిన్ వంటి న్యూరో ట్రాన్స్‌మిటర్స్ విడుదల వడానికి తోడ్పడుతుంది. అందుకే ఈ కాయను తిన్నప్పుడు చీకాకు తగ్గుతుంది. దీనిలోని ఎరుపు రంగుకు కారణమైన లైకోపీన్ అనే పదార్థం క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తుంది. పుచ్చకాయలో అధిక మొత్తంలో ఉన్న పొటాషియం మూత్రంలో యూరిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఇది విరేచనాలు, వాంతులు, వికారం వంటి సమస్యలను నివారిస్తుంది.

### త్వరగా పండడానికి కెమికల్స్

పుచ్చకాయలు తొందరగా పండడానికి కొందరు వ్యాపారులు అక్రమ మార్గాలను అవలంభిస్తున్నారని వినియోగదారులు భయపడుతున్నారు. కొన్నప్పుడు ఎర్రగా ఉందని, ఇంటికొచ్చి కోసి చూసాక పగుళ్ల ఉంటూ ఒక రకమైన వాసన వస్తోందని వారు చెబుతున్నారు. కాయ త్వరగా పండడానికి కార్బైడ్ అనే కెమికల్‌ను చల్లుతూ పండులోపల సాధారణం కంటే ఎక్కువ ఎరుపు రంగు కనిపించడానికి ఇంజక్షన్లు వేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయంటున్నారు. ఈ పండ్లలో ఏ రసాయనాలు వాడుతున్నారనే విషయంపై మరింత లోతుగా వివరాలు సేకరించేందుకు పండ్లను ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపిస్తున్నామని కూకట్‌పల్లి ఫుడ్‌సేఫ్టీ అధికారి బి.పవన్ కుమార్ తెలిపారు. పుచ్చకాయ పసుపు మచ్చలతో కొద్దిగా తెల్లగా ఉంటే దానికి ఇంజక్షన్ చేసినట్లుగా భావించాలని, వాటర్ మిలన్‌పై ఏవైనా రంధ్రాలు ఉంటే ఇంజక్షన్ ఇచ్చినట్లుగా గుర్తించాలని ఆయన హెచ్చరిస్తున్నారు. ఈ పండ్లను గుర్తించకపోతే అనారోగ్యం బారిన పడడం ఖాయమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఎంతోమందికి జీవనోపాధి

పుచ్చకాయ మన దేశంలో ఎంతోమందికి జీవనోపాధిని కల్పిస్తోంది. శివరాత్రికి ముందు నుంచి దిగుబడి పెరగడంతో చిరు వ్యాపారులు వేసవికాలం ముగిసే వరకు ఈ వ్యాపారాన్నే జీవనోపాధిగా ఎంచుకుంటున్నారు. దీంతో జీడిమెట్ల, సూరారం కాలనీ, బాలానగర్, కేపీహెచ్‌బీకాలనీ, చింత్, భరత్‌నగర్ కాలనీ, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల్లో చిరు వ్యాపారులు పండ్లను రాసులుగా పోసి కిలో రూ.30 నుంచి రూ.40 వరకు విక్రయిస్తుంటే, మరికొందరు వ్యాపారులు పుచ్చకాయ ముక్కలను ఐస్‌పై చేర్చి వాటికి ఉప్పు, మసాల పొడులను చేర్చి కేవలం రూ.20 నుంచి రూ.25 అందిస్తున్నారు.

## ● కార్పొరేషన్ కార్యాలయం.. సమస్యలమయం



కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో తుప్పు పట్టిన ఇనుప కుర్చీలు



వంగిపోయిన ఫ్యాన్ రెక్కలు

నిజాంపేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేషన్ కార్యాలయం సమస్యలమయంగా తయారైంది. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఇనుప చైర్లు తుప్పు పట్టి కూర్చోలేని విధంగా మారాయి. గాలి కోసం ఫ్యాన్ కిందకు వెళదామంటే ఒంగిపోయినవే దర్శనం ఇస్తున్నాయి. ఆపై దుమ్ము పట్టి కనిపిస్తున్నాయి. నిత్యం కార్యాలయానికి వేలాది మంది ప్రజానీకం వస్తుంటారు. ఎండలో వచ్చిన వారు కొంతసేపు సేద తీరుదామంటే ఫ్యాన్‌లు ఎక్కడ నెత్తిన ఊడిపడుతాయోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చైర్లలో కూర్చోందామని భావిస్తే విరిగి కింద పడతామేమోనని జంకుతున్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ● చెత్త.. చింత



ఆదర్శనగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్ సమీపాన పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఆదర్శనగర్, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో ఉన్న రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయింది. శానిటేషన్ సిబ్బంది సకాలంలో తొలగించకపోవడంతో కాలనీలు, బస్తీలు మురికికూపంగా తయారవుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో.. రోడ్లపక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త పడేస్తున్నారు. అందులో కుక్కలు, పందులు చేరి చిందరవందరగా చేస్తున్నాయి. అందులో నుంచి దుర్వాసన వెదజల్లుతుంది. దోమల ఉధృతి తీవ్రతరం కావడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సకాలంలో ఈ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వేడుకుంటున్నారు.

## ●అలుముకున్న.. అంధకారం



హెచ్ఏఎల్ కాలనీలో వీధి దీపాలు లేక అలుముకొన్న చీకటి

షాపూర్‌నగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): వీధిలైట్లు వెలగక కాలనీలు అంధకారంగా మారుతున్నాయి. వాటికి మరమ్మతులు చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి ఎన్నిమార్లు మొరపెట్టుకొన్నా అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్‌కాలనీ, ఐదవ రోడ్డులో, సూరారంలో వీధి లైట్లు వెలగక ప్రజలు సతమతమవుతున్నారు. చీకటిపడితే చాలు ఈ ప్రాంతాల్లో అంధకారం అలుముకుంటుంది. ట్యూషన్ విద్యార్థులు, పనిమీద వెళ్లే వారు నానా అగచాట్లకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే వీటికి మరమ్మతు చేయాలని కోరుతున్నారు.



మంటలను ఆర్పుతున్న ఫైర్‌సిబ్బంది

## జీడిమెట్లలో స్వల్ప అగ్నిప్రమాదం

జీడిమెట్ల, మార్చి7(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని శ్రీవేంకటేశ్వర కోపరేటివ్ సొసైటీ.. అల్యూమినియం డైస్ పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. కంపెనీలో నిల్వ చేసిన క్రూడ్ ఆయిల్ డ్రమ్ముల వద్ద మంటలు చెలరేగాయి. కంపెనీ కార్మికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే ఫైర్‌సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే వారు చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జీడిమెట్ల పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దాబాలు, బెల్టుషాపులపై దాడులు

పేట్‌బషీరాబాద్,మార్చి 7(ఆంధ్రజ్యోతి): కొన్ని రోజుల నుంచి పలు దాబాలు, బెల్టుషాపులపై పేట్‌బషీరాబాద్ పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పేట్‌బషీరాబాద్ పరిధిలోని పలు కాలనీలు, గ్రామాల్లో రాత్రిళ్లు తనిఖీలు చేపడుతున్నారు. గురువారం కూడా రెండు దాబాలపై దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని గుర్తించారు. వీటిపై, దూలపల్లిలోని స్టీల్‌సిటీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేశ్వరెడ్డి తెలిపారు.



కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను పలకరిస్తున్న చిరంజీవి

## యాదవ్ బాగున్నావా..

● కార్పొరేటర్‌కు సినీ హీరో చిరంజీవి ఆత్మీయ పలకరింపు

ఓల్డుబోయినపల్లి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సినీ అగ్ర నటుడు చిరంజీవి.. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను ఆత్మీయంగా పలకరించారు. గురువారం రాత్రి మాదాపూర్ హైటెక్స్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకరరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. ఇదే వేడుకకు నర్సింహ విచ్చేశారు. ఇద్దరూ తారసపడిన సందర్భంగా కార్పొరేటర్‌ను భుజంతట్టి యాదవ్ బాగున్నావా? అని చిరు అడిగారు. దీంతో కార్పొరేటర్‌తో పాటు ఆయన వెంట ఉన్న అభిమానులంతా కేరింతలతో ఆ ప్రాంతం అంతా సందడిగా మారింది. అందరూ కలిసి అగ్ర హీరోతో ఫొటో దిగారు. అప్పట్లో ప్రజారాజ్యం తరపున జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముద్దం గెలుపొందడం తెలిసిందే.



ప్రసంగిస్తున్న నర్సింహరాజు

## ఇద్దరూ.. సమానమే : సీఐ నర్సింహరాజు

బాలానగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని బాలానగర్ సీఐ నర్సింహరాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ ఆధ్వర్యంలో బాలానగర్ శ్రీనగర్ భాస్కర్‌రావు భవన్‌లో ఏర్పాటు చేసిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే మార్పు కీలకమని, ఇది మన ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. లింగ వివక్షకు తావివ్వకుండా తల్లిదండ్రులు పిల్లలను సమానంగా పెంచాలని, సమాజం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయక కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రామిక మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు అనిత, సబియా, భాషమ్మ, శిరీష, సుగుణ, ధర్మరావు, కవిత, మంజుల సౌభాగ్యమ్మ, పుష్పమ్మ, పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు

## నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

బాలానగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో సహోద్యోగినిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా గురువారం స్థానిక ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రీశ్రీనగర్ నుంచి ప్రశాంత్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే అక్కడి పోలీసులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సదరు అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# అన్నింటా సగం..

● బంధాలకు అనుగుణంగా ఆప్యాయతను పంచుతున్న నారీమణులు ● అన్ని రంగాల్లో మగవారితో పోటాపోటీ
● బతుకుబండిని మోయడంలోనూ తమ వంతుగా.. ● అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రత్యేకం

స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే. తల్లిగా, భార్యగా, కూతురిగా, చెల్లిగా, కోడలిగా.. ఈ బంధాలకు అనుగుణంగా ఆప్యాయతను పంచుతూ అందమైన పొదరిల్లును నిర్మిస్తున్నారు. అంతేనా.. మగవారితో పోటీ పడుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఆకాశంలో సగం.. అన్నింటా సగం అన్నట్లుగా బతుకు పోరాటంతో కుటుంబ బాధ్యతలను సైతం మోస్తున్నారు. అనేక రంగాల్లో రాణిస్తూ తమదైన ముద్ర వేస్తున్నారు. మహిళా సాధికారత కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా వారి మాటల్లోనే..

- జోన్‌బృందం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి)

### గృహహింసను నిర్మూలించాలి



కొందరు వివాహితలు ఎదుర్కొంటున్న గృహహింసను అధికారులు, ప్రభుత్వాలు అరికట్టేందుకు కఠినమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారిపై జరిగే అన్ని రకాల అఘాయిత్యాలను అరికట్టేందుకు అన్ని చర్యలు చేపట్టాలి.

శివ పార్వతి , స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు

### మాదే కీలక పాత్ర



ప్రతీ రంగంలో స్త్రీ ప్రాధాన్యత పెరిగింది. పురుషులతో పాటు అన్ని కార్యకలాపాల్లో ముందుండి ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. పురుషులతో పాటు సమానంగా అన్ని పనులు చేస్తారన్నది ప్రభుత్వాలు గుర్తించాలి. సాధికారిత కోసం నిరంతరం కృషి చేస్తా.

డాక్టర్ నవనీత

### ఇష్టమైన రంగంలో రాణించవచ్చు



నేటి ప్రపంచంలో స్వేచ్ఛగా బతుకుతున్నాం. మనకు నచ్చిన రంగంలో కెరీర్‌ను రూపొందించుకుంటున్నాం. నాయకత్వం పాత్ర కూడా విజయవంతంగా పోషిస్తున్నారు. ప్రతీ స్త్రీకి సాధికారత ఎంతో విలువైనది.

డాక్టర్ భరణి

### విద్యావంతులైతే కుటుంబం అభివృద్ధి



మహిళలు చదువుకునేందుకు కుటుంబం ప్రోత్సహించాలి. అప్పుడే వారి ఎదుగుదలకు బాటలు పడుతాయి. వారు విద్యావంతులైతే కుటుంబం అభివృద్ధి చెందుతుంది.

కుసుమ లత, ఉపాధ్యాయురాలు

### సాంకేతికతను అందిపుచ్చుకొని అగ్రభాగాన..



మహిళలకు చదువు ముఖ్యం. ప్రస్తుతం వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారు. వారికి వెన్నుదన్నుగా నిలిస్తే అద్భుతాలు సృష్టిస్తారు.

లావణ్య, ఎస్ఐ

### సమానత్వాన్ని ప్రోత్సహించాలి



మహిళలు ఎదుర్కొనే సవాళ్లకు త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపేలా ప్రభుత్వ చర్యలు ఉండాలి. లింగ సమానత్వం మహిళలు సాధించగలిగిన రోజు మహిళా సాధికారత వస్తుంది.

రుక్మిణీ మాధవి, డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ నిజాంపేట్

### చదువుతోనే ఉన్నతస్థాయికి..



చదువుతోనే సమానత్వం చేకూరుతుంది. ఇది ఒక్కటే విజ్ఞానం వైపు నడుపుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తనం నుంచే మహిళలను చదువుకునేందుకు కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలి.

సుజాత, ఉపాధ్యాయురాలు

### మా హక్కులను పరిరక్షించాలి



మహిళల హక్కులపై పోరాటాలు చేస్తే అణచివేస్తున్నారు. పోరాడుతున్న మహిళలపై కేసులు బనాయిస్తున్నారు. హక్కులను కాలరాస్తూ ఉద్యమాలు నీరుగారుస్తున్నారు.

అనూరాధ, ఐఎఫ్‌టీయూ

# బ్రెయిన్‌డెడ్ యువకుడి అవయవదానం

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన కొడుకు అవయవాలను తల్లిదండ్రులు దానం చేశారు. తమ కుమారుడు ఇక లేడని ... పుట్టెడు బాధలో ఉన్నా... పలువురి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు పడిన తాపత్రయం అభినందనీయం. అయితే లేకలేక కలిగిన ఒక్క కుమారుడూ కానరాని లోకాలకు వెళ్లాడని గుండెలు బాదుకుంటూ రోధిస్తున్న తీరు పలువురినీ కంటతడి పెట్టించింది. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..

- ● జీవన్‌దాన్ సంస్థకు అప్పగించిన తల్లిదండ్రులు
- ● తాను చనిపోతూ పలువురి జీవితాల్లో వెలుగులు
- ● రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి
- ● ఒక్కగానొక్క కొడుకు లేడని.. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు

పేట్‌బషీరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఏపీకి చెందిన ఉప్పు సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలిసి వలస వచ్చి నగర శివారు జీడిమెట్లలోని గంగా ఎన్‌క్లేవ్ రాయల్ నెస్ట్ అపార్టుమెంట్ నివాసం ఉంటున్నారు. ఆయన సీఏ(చార్టర్డ్ అకౌంటెంట్) గా స్థిరపడ్డాడు. ఈ దంపతులకు వివాహమైన 20 ఏళ్లకు కుమారుడు సాయి సుబ్రహ్మణ్యం (20) జన్మించాడు. అతను వికారాబాద్‌లోని కేఎల్‌వర్సిటీలో సీఎస్సీ 4వ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 4న సాయంత్రం అపార్టుమెంట్ నుంచి కొంపల్లి వైపు జిమ్ చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం, అతను ప్రయాణిస్తున్న బైక్ ఢీకొట్టుకున్నాయి. దీంతో సుబ్రహ్మణ్యం కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు కిమ్స్ ఆస్పత్రికి తరలించగా ఈ నెల 6న సాయంత్రం చికిత్స పొందుతున్న క్రమంలో బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ముందుకొచ్చి అవయవాలను జీవన్‌దాన్ సంస్థకు అప్పగించారు. ఒక్కగానొక్క కొడుకు దూరం కాగా కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగి పోయారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సాయి సుబ్రహ్మణ్యం (ఫైల్)

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు స్వాగతం పలుకుతున్న భారతి, మహిళలు

నిజాంపేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్య పడుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్‌లోని సప్తపది గార్డెన్స్‌లో ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ 10వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆకుటుంబం మాత్రమే అభివృద్ధి చెందుతుందన్నారు. అదే ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించినప్పుడే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చెలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ, సుజాత, విజయలక్ష్మి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జీడిమెట్ల : పదేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి కుత్బుల్లాపూర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట దేవమ్మబస్తీలో రూ. 17లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అశోక్, మారయ్య, జైహింద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ముస్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

## ఇంటి పన్నులు తగ్గించాలి

●మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆందోళన

పేట్‌బషీరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు అధికంగా వస్తున్నాయని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట ప్లకార్డులను చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ సాగర్‌ల ఆధ్వర్యంలో వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేసి నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలు ప్రజలు కట్టే పన్నులతోనే నడుస్తాయన్నారు. అలాంటప్పుడు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అశాస్త్రీయ పద్ధతిలో పన్ను భారం మోపడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తీరు సరిగా లేదని విమర్శించారు. టాక్స్ తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, కౌన్సిల్ సభ్యులు జనార్దన్‌రెడ్డి, అశోక్, శంకర్‌నాయక్, లక్ష్మి, మాధవి, దుర్గ, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మురళీ కృష్ణ పాల్గొన్నారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న బీజేపీ నాయకులు

## బీజేపీ శ్రేణుల సంబురాలు

ఫతేనగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై ఫతేనగర్ బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నాయి. పైప్‌లైన్ రోడ్డు నుంచి ఫతేనగర్ బ్రిడ్జి వరకు డివిజన్ నాయకులతో కలిసి బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులు బీజేపీకి జైకొట్టారన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక సీటును కూడా గెలుచుకోక పోవడం ఆ పార్టీకి చెంప పెట్టన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్, మోర అశోక్, సురేష్, యాదగిరి, బేతిరమేష్, హరిప్రసాద్, నాగేష్, భానేష్, నరేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.